




epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక



సంపుటి : 19 సంచిక : 68 | 21-05-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00




## ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు.

2



2

## జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది.



2

## సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది.



# నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

## అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన

## పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




వివరాలు 2లో..

ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ది పనులుకు సంబందించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు.

మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయి లో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్ట్‌లకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.






# జిల్లాలకు కూడా ఐటీ విస్తరణ

'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు

డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ

ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన

2 లో..

ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు: బండి సంజయ్

కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించినట్లు వెల్లడి

కన్న కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా అని ప్రశ్న

కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చింది బీజేపీయే అన్న బండి సంజయ్



2

నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు.




## మెటాలో భారీగా ఉద్యోగుల తొలగింపు

వార్త 2లో

## శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.




## ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక

వార్త 2లో

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# కోహ్లీ, ధోనీ సరసన సునీల్ నరైన్..






ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరఫున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు. 2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# ఐపీఎల్‌లో ట్రెండింగ్‌లో నోట్ సంబరాలు

మొన్న రఘు శర్మ, నిన్న ఉర్విల్ పటేల్. ఈ ఐపీఎల్?లో నోట్ సంబరాలు చేసుకొని ట్రెండింగ్?లో నిలిచిన క్రికెటర్లు వీళ్లు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ మహారాజ్ సింగ్ కూడా అదే ట్రెండ్ ఫాలో అవుతూ మైదానంలో అలాంటి సెలబ్రేషన్నే చేసుకొని వైరల్? అయ్యాడు. అయితే ఐపీఎల్?లో ఇలా చిటీ రాసుకొచ్చి కెమెరాకు చూపిస్తూ సెలబ్రేషన్స్ చేసుకోవడంపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డెల్ స్టెయిన్ స్పందించాడు. ఐపీఎల్?లో ఈ రకమైన సెలబ్రేషన్స్?కు కాలం చెల్లిందని అభిప్రాయపడ్డాడు. తాజాగా ఎకానా స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో లఖ్?నవూ సూపర్ జెయింట్స్ యువ ఆటగాడు ఆకాశ్ మహారాజ్ సింగ్ అదరగొట్టాడు. మూడు వికెట్లు తీసి చెన్నై టాపార్డర్?ను కుప్పకూల్చాడు. అతడు వరుసగా గైక్వాడ్, శాంసన్, ఉర్విల్ పటేల్?ను పెవిలియన్?కు చేర్చాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా

CINEMA



# క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.



# రవితో రిలేషన్స్ వదులుకుంటున్నా

### ట్రోల్స భరించలేక..చెన్నై వదిలి వెళుతున్నా

### గాయని కెనీషా సుదీర్ఘ పోస్ట్

తమిళ నటుడు జయం రవి (రవి మోహన్)తో రిలేషన్‌లో ఉన్నట్లు వస్తోన్న వార్తలపై కెనీషా స్పందించారు. రవితో తన రిలేషన్‌కు ముగింపు పలికినట్లు పరోక్షంగా చెప్పారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ వార్తలతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని చెప్పిన ఆమె.. చెన్నై వదిలి వెళ్లిపోతున్నట్లు తెలిపారు. తనకెంతో ఇష్టమైన సంగీతాన్ని కూడా వదులుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌స్టా ఖాతాను డిలీట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నేను ఎన్నోసార్లు చెప్పాల్సిన దానికంటే ఎక్కువే చెప్పాను. ఈ కథలోకి నేను ఎంతో ప్రేమతో అడుగుపెట్టాను. కానీ ఇప్పుడు నిశ్శబ్దంతో వెనుదిరుగుతున్నాను. కొన్నిసార్లు ప్రపంచం మొత్తం అహంకారాలు, అవాస్తవ కథనాలతో నిండిపోతుంది. అక్కడ మంచితనానికి చోటు కూడా ఉండదు. అలాంటి పరిస్థితుల్లో ప్రేమ కూడా భారంగా మారుతుంది. ఒక మనిషిని రక్షించే ప్రయత్నంలో నేను చాలా కోల్పోయాను. కానీ నాకు ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. ప్రదర్శనలకే ప్రాధాన్యమిచ్చే ఈ లోకంలో మంచితనానికి విలువ లేదని అన్నారు. అతడు ఇక పూర్తిగా మీవాడే'. దీనిపై ఇక ఎలాంటి వివరణలు ఇవ్వను. ఇకపై నేను యుద్ధాలు చేయలేను. పోరాడనూ లేను. మంచి వ్యక్తులకు జీవించడానికి ఒక అవకాశం ఇవ్వాలని అనుకోవడం, వారికి అండగా నిలబడాలని ముందుకురావడం నా అమాయకత్వం. కానీ ఈ ప్రపంచం కేవలం అబద్ధాల కోరులు, మాయగాళ్లతో నిండిపోయింది. నేను అతడిని పూర్తిగా వదులుకుంటున్నాను. అలాగే, ఇప్పటివరకూ తీసుకున్న బాధ్యతలన్నింటి నుంచి వైదొలుగుతున్నా. ఈలోకంలో త్యాగాలు చేసిన జీవితంలోని నిజాల కంటే.. భావోద్వేగాలతో అల్లిన కథలనే జనం నమ్ముతారు. మొత్తానికి మీరు కోరుకున్నదే జరిగిందని అంటూ నేను ఓడిపోయాను. చెన్నై వదిలి వెళ్లిపోతున్నాను. నా సంగీతాన్ని, నా థెరపీని, నా జీవితానికి సంబంధించిన ప్రతిదాన్ని వదిలేస్తున్నాను. తన భార్య ఆర్తి నుంచి విడిపోతున్నట్లు రవిమోహన్ 2024లో ప్రకటించారు. ఆ క్రమంలోనే.. గాయని కెనీషాతో రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ రూమర్స్ వచ్చాయి.

# విడాకులు వచ్చే వరకు నటించను

## తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ...తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు. ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది. నా కెరీర్‌లో 95 శాతం చిత్రాలు హిట్. ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. మహిళల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశా. అలాంటి నాపై ఎన్ని నిందలు వేస్తున్నారు. నా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని నేను లక్షలు పెట్టివాళ్లను చదివించాను. వాళ్లపై నాకున్న ప్రేమ గురించి ఎవరికీ ఏమీ తెలియదు. నాకు ప్రేమలేదని రాసేస్తున్నారు. అవి ఎంత బాధిస్తోయో మీకేం తెలుసు అని బాధపడ్డారు. కేవలం ట్రోలింగ్ కారణంగానే తన స్నేహితురాలు కెనీషాను కోల్పోయానని అన్నారు. ఆమె ఎన్నో వేధింపులు ఎదుర్కొందన్నారు. ఇక తన వ్యక్తిగత జీవితంలో అడ్డంకులు అన్నీ తొలగిపోయిన తర్వాత కచ్చితంగా నటిస్తానని రవిమోహన్ చెప్పారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## గుర్రంపోడు మండల కేంద్రంలో మాల మహానాడు సమావేశం



అక్షరకలం దేవరకొండ

గుర్రంపోడు మండల కేంద్రంలో మాల మహానాడు మండల నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు లకుమాల మధుబాబు హాజరయారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య ఆదేశాల మేరకు మాలల భవిష్యత్ కార్యాచరణ పై త్వరలో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేస్తామని అందరూ కలిసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గోగు జగన్, సాగర్ నియోజకవర్గం కార్యదర్శి సల్వాది రజినీకాంత్, గుర్రంపోడ్ మండల యూత్ అధ్యక్షులు గోగు నరేష్, కల్వపల్లి వార్డు మెంబర్ గోగు నగేష్, కల్వపల్లి అధ్యక్షుడు గోగు ఆంజనేయులు, కల్వపల్లి ఉప అధ్యక్షుడు మాల మహానాడు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్యాలలో మందులపై కార్పొరేట్ డిస్కౌంట్లపై కెమిస్టుల యుద్ధం




అక్షర కలం : చిట్యాల

ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కెమిస్ట్ ౘ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చిట్యాల పట్టణంలో మెడికల్ షాపుల బంద్ పాటించి నిరసన తెలిపారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నిలిపివేయాలని, నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని మందుల అక్రమ అమ్మకాల నియంత్రణ, కార్పొరేట్ సంస్థలు ఇస్తున్న అధిక డిస్కౌంట్లపై నియంత్రణ తీసుకురావాలని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నకిలీ మందుల విక్రయాల ను పూర్తిగా నివారించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల పట్టణం, మండల వ్యాప్తంగా మెడికల్ షాపులు మూసివేసి బంద్ పాటించారు. అనంతరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో బ్యానర్లు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వల్లపు నరేందర్, గౌరవ అధ్యక్షుడు అంతటి అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు ఏనుగు శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి కైరం కొండభాస్కర్, సభ్యులు ఎస్. వెంకన్న, అంతటి స్వామి, నవీన్ రెడ్డి, గంజి శ్రీనివాస్, గంజి గోవర్ధన్, శ్రీశైలం, లింగస్వామి, నగేష్, భరత్, అరుణ్ కుమార్, రాజశేఖర్, వెంకటేశం, విక్రమ్, పాషా, రాకేష్ గౌడ్, మధు, దుర్గయ్య, మెహర్ బాబు తదితరులు పాల్గొన్నారు..

## ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి- దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియా

అక్షరకలం దేవరకొండ

భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (సర్ ) మ్యాపింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పక్కాగా పూర్తి చేయాలని దేవరకొండ రాజస్వ మండలాధికారి (ఆర్డీఓ) పి. పద్మ ప్రియా సూచించారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆమె ఒక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పద్మ ప్రియా మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపడుతున్న 'ఎస్ఐఆర్' మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇందులో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా నిబంధనలు పాటించాలని అధికారులను ఆదేశించారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందని చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి యువతీ యువకుడు కొత్తగా ఓటరుగా నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలి. ఓటర్ల జాబితాలో తప్పుల సవరణలు, పేర్ల మార్పులు, చేర్పుల ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి. ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగడానికి అన్ని రాజకీయ పార్టీలు తమ తమ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను తక్షణమే నియమించాలని ఆర్డీఓ పి. పద్మ కోరారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఈ నియామకాలు పూర్తి చేసి అధికారులకు జాబితా సమర్పించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సజావుగా సాగడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరకలం దినపత్రిక కథనానికి స్పందన

### చిట్యాల 'గ్రోమోర్'లో లింకు ఎరువుల విక్రయాలు సీజ్

### రైతుల ఆవేదనపై స్పందించిన వ్యవసాయ శాఖ

### భూ ఔషధ ఎఫ్-20 ఆర్గానిక్ ఎరువుల అమ్మకాలపై పూర్తిగా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ

### లింకు లేకుండానే రసాయన ఎరువులు కొనుగోలు చేయవచ్చు

### మండల వ్యవసాయ అధికారి గిరిబాబు

అక్షరకలం చిట్యాల







అక్షరకలం
చిట్యాల 'గ్రోమోర్'లో రైతుల ఆవేదన..
అడ్డగోలు నిబంధనలపై ఆగ్రహం!
--చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని చిట్యాల రైతుల హెచ్చరిక

రైతుల సమస్యలపై 'అక్షరకలం' దినపత్రికలో వచ్చిన కథనం తన ప్రభావాన్ని చాటుకుంది. చిట్యాల పట్టణంలోని గ్రోమోర్ సెంటర్‌లో రసాయన ఎరువులతో పాటు ఆర్గానిక్ ఎరువులను అడ్డగోలుగా లింకు పెట్టి అమ్ముతున్నారంటూ.. 'చిట్యాల గ్రోమోర్‌లో రైతుల ఆవేదన, అడ్డగోలు నిబంధనలపై ఆగ్రహం' అనే శీర్షికతో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి వ్యవసాయ అధికారులు స్పందించారు. ?రైతులకు నష్టం చేకూరుస్తూ, బలవంతపు విక్రయాలకు పాల్పడుతున్న గ్రోమోర్ సెంటర్‌పై బుధవారం చిట్యాల మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించి, చట్టపరమైన చర్యలు చేపట్టారు.

### ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 క్లాజ్ 28 ప్రకారం చర్యలు...

గ్రోమోర్ సెంటర్‌లో రసాయన ఎరువులైన డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు కావాలంటే, వాటితో పాటు ఖరీదైన ఆర్గానిక్ ఎరువులను కూడా కచ్చితంగా కొనాలంటూ రైతులను వేధిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులు, పత్రికా కథనం ఆధారంగా అధికారులు విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఈ దందాను అరికట్టేందుకు ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 క్లాజ్ 28 నిబంధనల ప్రకారం గ్రోమోర్ సెంటర్‌పై కఠిన చర్యలు తీసుకున్నారు.

### ఎరువుల స్టాక్ పూర్తి సీజ్..

ఇందులో భాగంగా గ్రోమోర్ సెంటర్ నుండి విక్రయిస్తున్న 'భూ ఔషధ', 'ఎఫ్-20' ఆర్గానిక్ ఎరువుల అమ్మకాలను పూర్తిగా నిషేధిస్తూ వ్యవసాయ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా, ప్రస్తుతం సదరు కేంద్రంలో నిల్వ ఉంచిన భూ ఔషధ, ఎఫ్-20 ఆర్గానిక్ ఎరువుల స్టాక్‌ను పూర్తిగా సీజ్ చేశారు.

### రైతులకు లభించిన పెద్ద ఉపశమనం..

వ్యవసాయ అధికారుల తక్షణ చర్యలతో స్థానిక రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ ఇకపై రైతు సోదరులెవరూ గ్రోమోర్ సెంటర్ నుండి ఎలాంటి ఆర్గానిక్ ఎరువుల లింకు లేకుండానే, తమకు కావలసిన రసాయన ఎరువులను నేరుగా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టేలా ఏ ఫెర్టిలైజర్ షాపు వారైనా లింకు నిబంధనలు పెడితే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. కాగా అధికారుల చేత చర్యలు తీసుకునేలా చేసిన 'అక్షరకల' దినపత్రికకు ఈ సందర్భంగా మండల రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అక్షర కలం దినపత్రిక రైతుల పక్షాన నిలిచి రైతులకు న్యాయం చేసే విధంగా కథనం రాశారు. ఈ కథనానికి వ్యవసాయ శాఖ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంది. చిట్యాల రైతుల పక్షాన దినపత్రికకు మరియు వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను

**బొబ్బిలి శివశంకర్ రెడ్డి,**
**రైతు సంఘం నాయకులు**

# స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

### 47 యూనిట్లకు గాను 442 దరఖాస్తులు

### పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

### మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షర కలం

నల్లగొండ నగరంలోని షెడ్యూల్డ్ కులాల కుటుంబాల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సర కార్యాచరణ ప్రణాళిక కింద బుధవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో 'జాయింట్ ఐడెంటిఫికేషన్ కమిటీ' ఆధ్వర్యంలో దరఖాస్తుదారులకు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాల ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన అభ్యర్థులను పూర్తి పారదర్శక విధానంలో ఎంపిక చేసి, బ్యాంకు రుణం, కార్పొరేషన్ సబ్సిడీతో వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన స్పష్టం చేశారు. సబ్సిడీ ఆధారిత పథకాల ద్వారా ఎస్సీ కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడాలనేదే ఈ కార్యక్రమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సర ప్రణాళిక ప్రకారం




నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్‌లకు గాను మొత్తం 47 యూనిట్లు మంజూరయ్యాయని కమిషనర్ తెలిపారు. ఈ యూనిట్ల కోసం ఆన్‌లైన్ ద్వారా మొత్తం 442 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు.

### లబ్ధిదారుల వడపోత..

అభ్యర్థుల విద్యార్హతలు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు వారి స్థానిక ఉపాధి అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించి, జాయింట్ ఐడెంటిఫికేషన్ కమిటీ ద్వారా అర్హులైన నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు కమిషనర్ వెల్లడించారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, ప్రభుత్వ ఫలాలు అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూల కార్యక్రమంలో వివిధ బ్యాంకుల అధికారులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ అధికారులు, టి.ఎం.సి శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మున్సిపల్ సిబ్బందితో పాటు దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

442 దరఖాస్తులు... ఇవి టూ వీలర్ కు 23 యూనిట్లు మంజూరు కాగా 243 దరఖాస్తులు వచ్చాయి.

ఇవి త్రీ వీలర్ కు 10 యూనిట్లు మంజూరు కాగా 177 దరఖాస్తులు వచ్చాయి.

పాడి పశువుల పెంపకం కు 12 యూనిట్లు మంజూరు కాగా 17 దరఖాస్తు వచ్చాయి. సోలార్ యూనివర్సల్ పంపులకు 2 యూనిట్లు మంజూరు కాగా 5 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 47 యూనిట్లకు గాను 442 దరఖాస్తులు వచ్చాయి.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చెన్నారంలో 'మట్టి' మాఫియా రెచ్చిపోతోంది..!

## ఏదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా

## అడ్డుకున్నా ఆగని దందా..

## గ్రామస్తుల ఆగ్రహం

## జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నా బేఖాతరు

అక్షరకలం దేవరకొండ

మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో మట్టి మాఫియా చెలరేగిపోతోంది. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఏదేచ్ఛగా మట్టి తోలకాలు సాగిస్తూ లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. జిల్లా ఉన్నతాధికారులు అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నా, ఇక్కడి మట్టి మాఫియా మాత్రం వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమ దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తోంది.

### గ్రామస్తులు అడ్డుకున్నా ఆగని తంతు..

చెన్నారం గ్రామ పరిధిలో జరుగుతున్న ఈ అక్రమ మట్టి రవాణాపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి సంపదను దోచేస్తూ, గ్రామానికి ఉన్న వనరులను



నాశనం చేస్తున్నారంటూ ఇటీవల గ్రామస్తులు స్వయంగా రంగంలోకి దిగి ఈ అక్రమ రవాణాను అడ్డుకున్నారు. అయినా సరే, వెనక ఎవరి అండదండలు ఉన్నాయో ఏమో కానీ.. మట్టి మాఫియా మాత్రం వెనక్కి తగ్గడం లేదు. గ్రామస్తుల హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా యథేచ్ఛగా జేసీబీలతో తవ్వకాలు జరుపుతూ, టిప్పర్లతో మట్టిని తరలిస్తూనే ఉన్నారు. చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా, ఈ మారుమూల గ్రామాల్లో మట్టి దందా ఎలా సాగుతోంది? స్థానిక అధికారుల నిఘా లోపించిందా, లేక మాఫియాతో చేతులు కలిపారా?" అని స్థానికులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో భారీ వాహనాలు మట్టిని తరలిస్తుండటంతో స్థానిక రహదారులు ధ్వంసమవడమే కాకుండా, తీవ్రమైన దుమ్ము ధూళితో గ్రామస్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్, మైనింగ్, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి చెన్నారం పరిసర ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వాహనాలను సీజ్ చేసి, సదరు మాఫియాపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2026, ఏప్రిల్ మాసములో 10వ, తరగతి ఉత్తీర్ణులై జి.పి.ఏ. 7 గ్రేడ్ / (400) మార్కులకు పైబడి లేదా సమానముగా ఉన్న యస్.సి, యస్టి, బిసి., ఇబిసి, మైనారిటి, వికలాంగుల విద్యార్థుల నుండి 2026-27 సం. గాను కార్పొరేట్ కళాశాలల యందు అడ్మిషన్ కొరకు నేటి నుండి జూన్ 6వ తేదీ వరకు అవకాశం ఉన్నందున విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి (ఇంచార్జ్) పి. సాహితి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొనేటప్పుడు అవసరమైన ధృవపత్రములను స్కాన్ చేసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని ఆమె సూచించారు. విద్యార్థులు వారి ధరఖాస్తును ఆన్ లైన్ లో ్ౕట్రజూం:ౕ/వశ్రీఖఅస్త్రుఖఅఖవజూఖం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ అను వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని, వారికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రములు తప్పని సరిగా కలిగి ఉండాలని, ఏ ధృవీకరణ పత్రము లేకున్నా అడ్మిషన్ లభించిందని ఆమె తెలిపారు. వివరములకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, కలెక్టర్ కాంప్లెక్స్, రూమ్. నెం.17. నందు సంప్రదించాలని ఆమె తెలిపారు.

# కోదాడలో మెడికల్ షాపుల బంద్

-- ఆన్‌లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా నిరసన




అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణంలో కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ షాపులు బంద్ నిర్వహించారు. ఆన్‌లైన్ ద్వారా మందుల అమ్మకాల వల్ల చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు పట్టణ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆన్‌లైన్ విక్రయాల కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది దుకాణాలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు, మెడికల్ షాప్ యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివిస్ వారి సహకారంతో వాటర్ ప్లాంట్ ప్రారంభం

అక్షరకలం చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో1, 7, 12, 18 వ వార్డులో దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేసిన మంచినీటి వాటర్ ప్లాంట్ ను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ ముకుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,స్థానిక వార్డు కౌన్సిలర్ ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోవాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసినందుకు దివిస్ లేబరేటరీ వారికి ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాక చిరంజీవి,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,చింతల ఉమామహేశ్వరి సాయిలు,బద్రి గాలయ్య,కో ఆప్షన్ మెంబెర్స్ నబీబి జానీ బాబు,పస్తం గంగరాములు,మాజీ కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ మెంబర్లు,డిసిసి కార్యదర్శి అర్ధ వెంక రెడ్డి,దివిస్ యాజమాన్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,కాలనీ లు,పాల్గొన్నారు.

# పంచాయతీ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా జక్కా రాఘవేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ జక్కా రాఘవేందర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ సర్పంచ్ ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం హైదరాబాద్ లోని వనస్థలిపురంలో జరిగిన రాష్ట్ర సర్పంచ్ ల కార్యవర్గ సమావేశంలో రాఘవేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. సర్పంచ్ ల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సౌదాని భూమన్న యాదవ్, ప్రజాగాయకులు ఏపూరి సోమన్న చేతులమీదుగా రాఘవేందర్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను భాధ్యత మరింతగా పెరిగిందని, గ్రామ అభివృద్ధి కోసం, ఆలాగే సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. తన నియామకం కొరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, సర్పంచ్ లు జనగాం పాండు, మాజీ సర్పంచ్ జక్కా కవిత తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా ఉపకరణాల పంపిణీ

యాదాద్రి భువనగిరి అక్షర కలం





యాదాద్రి భువనగిరి జిల్లాలోని దివ్యాంగ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని భువనగిరి మండల విద్యాధికారి పి. నాగవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలింకో ( ఏఎల్ఐఎంసీ ఓ) మరియు సమగ్ర శిక్షణ అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని భువనగిరి పెన్షనర్స్ భవనంలో ప్రారంభించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న లక్షల రూపాయల విలువ చేసే ఉపకరణాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమ్మిళిత విద్యా కో- ఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి కోరారు. జిల్లాలోని 17 మండలాల నుండి 148 మంది దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల ఉపకరణాలను అందించారు. చౌటుప్పల్, భువనగిరి, గుండాల మండలంలోని ముగ్గురు విద్యార్థులకు బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్స్ తో పాటు వీల్ చైర్స్, సి. పి.చైర్స్ , రోలేటర్లు, వినికిడి యంత్రాలు మరియు టి.ఎల్.ఎం. కిట్లు మొదలైనవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల విద్యాధికారి టి. సత్యనారాయణ,రిసోర్స్ పర్సన్లు కిరణ్, రామచంద్రు, రవీందర్ రెడ్డి, సుధామణి, సంధ్యారాణి, సుజాత, ఆలింకో ప్రతినిధులు సోనీ కుమారి, శోభిత్ ద్వివేది, సుమీత్ రాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

## భువనగిరి బైపాస్ లో లారీ ఢీ కొనగా జరిగిన ప్రమాదం





యాదాద్రి భువనగిరి

అక్షర కలం

భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన జమ్ముల లక్ష్మీకాంత్, కామారెడ్డి జిల్లాకు చెందిన మరొక యువకుడు భువనగిరి బైపాస్ లోని ఓ హోటల్ లో పనిచేస్తున్నారు. బుధవారం డ్యూటీ ముగిసిన పిదప బైపాస్ లో వెళుతూ ఐటిఐ వద్ద రూ టర్న్ తీసుకునే క్రమంలో వేగంగా వచ్చిన లారి ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రశాంత్ తన మోటార్ సైకిల్ పై, మిత్రునితో కలిసి భువనగిరి కి వస్తుండగా, అతి వేగంగా వచ్చిన లారి ఢీ కొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. భువనగిరి ఐటిఐ కళాశాల వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో అండర్ పాస్ నిర్మాణం చేసి, ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. భువనగిరి పట్టణ ఎస్ఐ లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఉన్నారు.

# ధాన్య సేకరణ అక్రమాలపై చర్యలు తీసుకోండి

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లాలోని పలు ధాన్య సేకరణ కేంద్రాలలో జరుగుతున్న అక్రమాలపై నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పార్టీ నాయకులు, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ధాన్య సేకరణలో జరుగుతున్న పలు అక్రమాలను ఆధారాలతో సహా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కనగల్ మండలం జి. ఎడవెల్లి గ్రామంలోని ధాన్య సేకరణ కేంద్రంలో రైతులను నిలువునా మోసం చేస్తున్నారని కంచర్ల భూపాల్ రెడ్డి కలెక్టర్ వివరించారు.?రైతులకు ఇచ్చే ట్రక్ షీట్లో ఒక రకమైన తూకం చూపిస్తూ.. మిల్లర్ల దగ్గరకు వెళ్లేసరికి మరో రకమైన తూకంతో కూడిన ట్రక్ షీట్లను ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ మోసానికి సంబంధించిన పక్కా ఆధారాలను ఆయన కలెక్టర్‌కు అందజేశారు.తిప్పర్తి మండలంలోని మర్రిగూడెం, తిప్పర్తి, ఇండ్లూరు, మామిడాల తదితర ధాన్య సేకరణ కేంద్రాలకు పక్క రాష్ట్రాల నుండి ధాన్యం వస్తోందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. స్థానిక నాయకులు, ధాన్య సేకరణ నిర్వాహకులు కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. దీనిపై తమ నాయకులు గతంలోనే ఆధారాలతో సహా బయటపెట్టినప్పటికీ, అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నల్గొండ మండలం అన్నెపర్తి ధాన్య సేకరణ కేంద్రంలో ఇప్పటివరకు కనీసం 25 శాతం కొనుగోళ్లు కూడా జరగలేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కలెక్టర్ వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

### -కలెక్టర్ సానుకూల స్పందన..

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమర్పించిన ఆధారాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.. వీటన్నింటిపై తక్షణమే విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధాన్య సేకరణ కేంద్రాల పరిశీలన, కలెక్టర్ వినతి పత్రం సమర్పించిన వారిలో నగర పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, అన్నెపర్తి సర్పంచ్ మేక అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎలుక శ్రీనివాస్ రెడ్డి, కోట్ల జైపాల్ రెడ్డి, పెతిక కరుణ్ జయరాజ్‌లతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

## ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి.




**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచి పని కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్, మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్ ఎఫ్ బిఎస్(నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం), తదితర అంశాలపై బుధవారం హైదరాబాదు నుంచి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, సెర్ప్ సీఈవో దివ్య అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు వేగవంతం కావడానికి సంబంధిత అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని, పూర్తిస్థాయిలో పని దినాలను సద్వినియోగం చేసుకునేలా ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం, చేయూత పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. దివ్యాంగులకు దేశవ్యాప్తంగా ఒకే విధమైన గుర్తింపును ఇచ్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుడిఐడి (యూనిక్యూ డిసేబిలిటీ ఐడెంటిటీ) కార్డులను అర్హులైన వారందరూ పొందేలా అవగాహన కలిగించాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలు ఉదయం ఏడులోపే తమకు నిర్దేశించిన పని ప్రదేశాలకు వెళ్లి విధులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న అంగన్వాడి భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మహిళా సంఘాల, తదితర భవనాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. విసి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జల్ సంచయి జన్ భగీరథి పురస్కారాలను మన జిల్లా పొందేలా అధికారులు విధులు నిర్వర్తించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. గ్రామీణ అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రంలోనే కాక దేశ వివిధ ర్యాంకింగ్ లోను జోగులాంబ గద్వాల జిల్లా మెరుగైన స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఏపీడి శ్రీనివాస్ , పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

## అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షర కలం**



సర్ ప్రక్రియను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి ఆదర్శవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 2002 నాటి ఓటరు జాబితా ఆధారంగా ప్రస్తుతం ఆ ఓటర్ల పరిస్థితి, 2002 తర్వాత కొత్తగా జాబితాలో చేరిన వారి అంశాలను పరిశీలిస్తూ 2026 ఓటరు మ్యాపింగ్ చేపట్టాలని తెలిపారు. ఇప్పటివరకు 80.65 శాతం ప్రక్రియ పూర్తయిందని, తక్కిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుమారు 10 శాతం మంది వచ్చిన వారి వివరాలను సేకరించి ధృవీకరణ చేపడతామని చెప్పారు. ఈ ప్రక్రియ కై 1575 మంది బీఎల్ఓలను నియమించామని, అన్ని రాజకీయ పార్టీల నుండి బీఎల్ఏలుగా ప్రతినిధులను నియమించాలని, వారి వివరాలను వీలైనంత త్వరగా అందిస్తే మ్యాపింగ్ ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ 2 ఫారాలు అందజేస్తామని, ఓటర్లు ఒక దానిని పూరించి సమర్పించాలని చెప్పారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధానాల్లో అవకాశం కల్పించామని వివరించారు. ఓటరు గుర్తింపు కోసం ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల ధృవీకరణ పత్రాలలో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. డబుల్ ఓట్లు లేకుండా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, మార్పులు అవసరమైతే ఫారం--8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 01 అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే యువత ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించిన కలెక్టర్, త్వరలో బిఎల్ఓలు, బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించిన సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారిని ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్, ఎంఐఎం నుండి రజియోద్దీన్, బిఆర్ఎస్ పార్టీ నుండి పంకజ్ యాదవ్, బిజెపి తరఫున లింగస్వామి, టిడిపి మల్లికార్జున్, బహుజన సమాజ్ పార్టీ రవికుమార్, యాదగిరి, సిపిఎం నుండి నర్సిరెడ్డి ఆఫ్ పార్టీ అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

## ట్యాబ్ ఎంట్రీ వంద శాతం పూర్తి కావాలి - కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

**అక్షరకలం నల్గొండ**





ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం ఉదయాదిత్య భవన్‌లో ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లు, మిల్లర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం సంబంధిత వివరాలను ట్యాబ్‌లో వెంటనే నమోదు చేసి, 100 శాతం డేటా ఎంట్రీ పూర్తయ్యే వరకు ఆపరేటర్లు పని చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. మిల్లర్లు ట్రక్ షీట్లను పూర్తిగా సిద్ధం చేసి సమర్పించాలని, ధాన్యం తరలింపులో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించి, రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా పనిచేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు అధికారులు, మిల్లర్లు, డేటా ఎంట్రీ సిబ్బంది సమిష్టిగా బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,పౌరసరఫరాల డిజిఎం టీబీఎస్ఎన్ ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్,పౌరసరఫరాల డిఎం రాంపతీ నాయక్, రైస్ మిల్లుల ప్రతినిధులు ఉన్నారు.

## కుల గణన పై సుప్రీం కోర్టు తీర్పు స్వాగతిస్తున్నాం - మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ : మే 20, ( అక్షర కలం న్యూస్ ):**



జన గణన లో కుల గణన లెక్కింపుకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కుల గణన నిర్వహించి ఎవరెంతో వారికంతా అనే సామాజిక న్యాయం తో ముందుకు పోతుందని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాదిరి దేశ వ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని తెలిపారు. జన గణన లో కుల గణన చేస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి తరువాత కాలం 13 లో బీసీ ల అంశం చేర్చలేదని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ గారి హైదరాబాద్ పర్యటన లో కాలం 13 లో ఎస్సీ ఎస్టీ లతో పాటు బీసీ గణన లెక్కించాలని కోరామని గుర్తు చేశారు. కుల గణన వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సుప్రీం కోర్టు కొట్టివేయడం సామాజి న్యాయానికి బలాన్నిచేదిగా ఉందన్నారు. జన గణన లో కుల గణన లెక్కిస్తే సామాజిక న్యాయం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కుల గణన ద్వారా కచ్చితమైన లెక్కలున్నప్పుడే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కుల గణన నిర్వహించి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల చేయడానికి చట్టం చేశామని ఆ బిల్లు రాష్ట్రపతి గారి వద్ద పెండింగ్ లో ఉందని కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

### క్రీడాకారులకు అల్పాహారం, స్నాక్స్ పంపిణీ



**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు (జూనియర్ ఎన్టీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి హాకీ శిక్షణ శిబిరంలో జూనియర్ ఎన్టీఆర్ మండల అభిమాన సంఘం నాయకుడు ఉయ్యాల నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.?ఈ సందర్భంగా క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి అల్పాహారం, స్నాక్స్ మరియు స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం చేకూరుతుందని అన్నారు. నేటి యువత క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలను సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో హాకీ కోచ్ గంగాపురం రాముతో పాటు ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు పాల బాలకృష్ణ, మాధగోని వెంకటేశం, మట్టిపెల్లి నాగరాజు, సాగర్ల వెంకన్న, దండంపెల్లి భరత్, కొత్త లింగస్వామి, బండ్ల సైదయ్య, ఆనగంటి నరేష్, బోయ సాయికుమార్, మహ్మద్ సోయల్ మరియు స్థానిక క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం




**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

బుధవారం సంగారెడ్డి సర్కిల్ లో ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఆఫీస్ ఆడిటోరియంలో జనరల్ బాడీ మీటింంగ్ జరిగింది. ఈ మీటింగుకు కంపెనీ బాడీ టీజీఎస్పీడీసీఎల్ ప్రెసిడెంట్ ఆనంద్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు,జనరల్ సెక్రటరీ బిచుపల్లి, సర్కిల్ ప్రెసిడెంట్ సుధాకర్ జనరల్ సెక్రెటరీ వినాయక కుమార్, సంగారెడ్డి సర్కిల్ డివిజన్స్ అధ్యక్షులు సెక్రటరీలు,అసోసియేషన్ ఎంప్లాయిస్ సమస్యలను వివరించడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ అన్ని విధాలుగా ముందుండి పోరాడుతుందని తెలిపారు. ప్రతి ఒక్క కార్మికుడి రక్షణ తమ బాధ్యత అని తెలిపారు.

## ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలి

### నల్గొండ రీజనల్ మేనేజర్ కే. జాని రెడ్డి

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల పిల్లలకు అందించే ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కే. జాని రెడ్డి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఆయన ప్రోత్సాహకాలు అందజేశారు. పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన ఉద్యోగుల, కార్మికుల పిల్లలకు మరియు ఇంటర్ ప్రధమ మరియు ద్వితీయ సంవత్సరం లో 400 మరియు 900 మార్కులకు పైగా మార్కులు సాధించిన పిల్లలకు శాలువా మరియు మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీ కృష్ణ , గ్యారేజీ ఇన్-చార్జ్ హనుమా నాయక్, కార్యక్రమాన్ని నిర్వహించిన టీజీఎస్ ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు డిపో ఉద్యోగులు అత్యధిక మార్కులు సాధించిన పిల్లలు పాల్గొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో 1000/990 మార్కులు సాధించిన ఎం.వర్ష, 1000/985 మార్కులు సాధించిన, బి. భాను తేజ, ఇంటర్ ప్రధమ సంవత్సరంలో 470/464 మార్కులు సాధించిన జి.శశాంక్ రెడ్డి, 470/461 మార్కులు సాధించిన దొంకేన నందిని మరియు పదవ తరగతిలో 600/582 మార్కులు సాధించిన ఆర్.సాహితి, 600/570 మార్కులు సాధించిన యంపల్ల రితిక లను మరియు అత్యధిక మార్కులు సాధించిన ఉద్యోగుల పిల్లలను అతిథులు సన్మానించి అభినందించారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 31 ఏళ్ల తర్వాత ఒక్కటైన మిత్రులు



**అక్షర కలం : చిట్యాల**

కాలం మారినా, వయసు పెరిగినా బాల్యపు జ్ఞాపకాలు, స్నేహ బంధాలు ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని నిరూపించారు ఆ పూర్వ విద్యార్థులు. నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామానికి చెందిన 1994-95 విద్యాసంవత్సరం నాటి ఎస్ఎస్సి విద్యార్థులు సుదీర్ఘ కాలం తర్వాత మళ్లీ ఒక్క చోటుకు చేరారు. అక్షరాలా 31 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత వారంతా కలుసుకోవడంతో అక్కడ అద్భుతమైన, భావోద్వేగభరితమైన వాతావరణం నెలకొంది.?ఇన్ని సంవత్సరాల తర్వాత తమ పాత స్నేహితులను, సహచరులను చూసుకున్న విద్యార్థినీ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తాము కలిసి చదువుకున్న రోజులు, చేసిన అల్లరి, పాఠశాల నాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ రోజంతా ఎంతో ఉల్లాసంగా, ఆనందంగా గడిపారు. బాధ్యతలతో కూడిన ప్రస్తుత జీవితాన్ని కాసేపు పక్కన పెట్టి, అందరూ మళ్లీ తమ బాల్యంలోకి వెళ్లిపోయారు. తమను క్రమశిక్షణతో పెంచి, విద్యాబుద్ధులు నేర్పి ఈ రోజు సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువులను ఈ సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతతో స్మరించుకున్నారు. నాటి తమ ప్రియతమ ఉపాధ్యాయులు బోయ అంజయ్య, శంకర్ లకు విద్యార్థులంతా కలిసి శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ వయసులో కూడా తమను గుర్తుపెట్టుకుని ఇంతగా గౌరవించినందుకు గురువులు ఇద్దరూ కూడా ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 1994-95 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 20:**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాము, మొర్రిగూడలోని రాఘవేంద్ర రైస్ మిల్ గోదాము, చింతగూడలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రం ను అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అవసరమైన లారీలను వెంటనే సమకూర్చాలని, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, హమాలీలు, లారీల సమన్వయంతో ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు (ఎం) నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా కందడి అనంతరెడ్డి

**ఆత్మకూరు (ఎం)అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్యం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కందరి అనంతరెడ్డి ని డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మరియు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగింది. నూతన అధ్యక్షుల్ని మండల కాంగ్రెస్ నాయకులు అభినందించారు.



# ప్రజాస్వామ్యంలో వినియోగదారుడే రారాజు

## రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియా.



**అక్షర కలం / ఇల్లెందు.**

ప్రజాస్వామ్యంలో వినియోగదారుడే రారాజు అని, తూనికలు కొలతల్లో విపరీతంగా వినియోగదారులు మోసపోతున్నారని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (సి ఏ టి సి ఓ) అధ్యక్షులు శంకర్ లాల్ చౌరస్య అన్నారు. అంతర్జాతీయ తూనికల కొలతల దినోత్సవం సందర్భంగా శంకర్ లాల్ చౌరస్య బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ కొలమాన శాస్త్ర విధాన రూపకల్పనలో వినియోగదారులకు విశ్వాసాన్ని పెంపొందించడం వరల్డ్ మెట్రాలజీ డే కర్తవ్యం అన్నారు. పిల్లలు తినే చాక్లెట్లు బిస్కెట్లు తినుబండారాలు మొదలుకొని వెండి బంగారు నగలు పెట్రోల్ డీజిల్ వంట నూనెలు భవన నిర్మాణాలు వినియోగించే ఇసుక కంకర సిమెంట్ ఇనుము ఊరు పేరు చిరునామా తదితర వివరాలు లేని ప్యాకింగ్ వస్తువులు చిన్న చిన్న దుకాణాలు మొదలుకొని షాపింగ్ మాల్స్ లలో నాణ్యతలేని అధిక ధరలతో విచ్చలవిడిగా లభ్యమవుతున్నాయని ఆయన అన్నారు. రెడీమేడ్ దుస్తుల మెజర్మెంట్లు బనీన్లు చెడ్డీల కొలతలు బ్రాసరీల కొలతలు చీరల కొలత ఐదు మీటర్లు అంటే నాలుగున్నర మీటర్లలో వస్తున్నాయని రోజు రోజుకు చిన్నగా అయిపోతున్న బిస్కెట్ ప్యాకెట్ 150 ఎంఎల్ ఉండవలసినటువంటి టీ కాఫీ 60ఎశ్రీ నుండి 40 ఎశ్రీ 30ఎశ్రీ స్థాయికి దిజారిపోతున్నాయి అన్నారు. గృహ నిర్మాణాలకు వినిగించే రాడ్ ఎంత ఎం ఎం ఉందనేది తెలుసుకోవడం కష్టంగా ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ ప్యాకింగ్ వస్తువుల పైన ఐఎస్ఐ ఏఎస్ఆర్ మార్కు ఉండాలని బంగారు నగల వ్యాపారులు తప్పనిసరిగా హాల్ మార్క్ నగలు మాత్రమే విక్రయించాలని ఆ ప్రకారం చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించినప్పటికీ వాటిని అమలు పరచడంలో విఫలం చెందారని ఆయన పేర్కొన్నారు. తూనీగల కొలతల శాఖకు ప్రత్యేక అధికారులు లేకపోవడం అంతేకాకుండా మంత్రిత్వ మంత్రిత్వ శాఖ కూడా లేకపోవడం వినియోగదారుల సమస్యలు నానాటికి పెరిగిపోయి పట్టించుకునే అధికారులు మంత్రులు లేకపోవడం తో వినియోగదారులు మోసపోతున్నారని తెలిపారు. తూనికల కొలతల విభాగంలో వినియోగదారులు మోసపోకుండా నాణ్యమైన వస్తువులకు ఇస్తున్న గ్యారెంటీలు అసంబద్ధంగా ఉంటున్నాయని వాటి విషయంలో వ్యాపారస్తులు వినియోగదారులను మోసం చేస్తున్నాయని తెలిపారు. వినియోగదారుడు కొన్న ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బంగారు ఆభరణాలు తీసుకునేటప్పుడు బంగారంలో రాగి ఎంత కలుపుతున్నాడు దానికి ఎంత రేటు వేస్తున్నాడు మొత్తం బంగారానికి ఎంత రేటు వేస్తున్నాడు బంగారం కొనేటప్పుడు పూర్తి అవగాహన వినియోగదారులు కలిగి ఉండాలన్నారు.

# సుందరయ్య వర్ధంతి సందర్భంగా ప్రజానాట్యమండలి ఆటపాట పాటిమీద గుంపు



**అక్షర కలం/ కారేపల్లి :**

పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు,దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, చారిత్రాత్మక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారథి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ సంస్కృతి ప్రజల కష్టసుఖాలు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికుల జీవితం పై సమస్యలపై ఆటపాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి సుందరయ్యకు తన నివాళులర్పించారు.

మంగళవారం రాత్రి ప్రజానాట్యమండలి పాటల పెద్దన్న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి . జగన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా పాటి మీద గుంపులో ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల శిక్షణా శిబిరం విజయవంతం కాగా ముగింపు రోజున కళాకారులు ప్రజా చైతన్య గీతాలు,కోలాటం,పల్లె సు, డబ్బుదళం వంటి కార్యక్రమాలు నిర్వహించగా పుచ్చలపల్లి సుందరయ్యకు ఇష్టమైన ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించుకోవాలని సామ్రాజ్యవాద విషయ సంస్కృతిని విడనాడాలని ఎందుకు ప్రజానాట్యమండలి కార్యక్రమాలు ప్రజలకు ప్రజా ఉద్యమాలకు అండగా నిలుస్తాయని ప్రజలు అందుకు సిద్ధం కావాలని ఏ జగన్ పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పూలమాల వేయగా, జెండాను ఏ జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజా సంస్కృతిని పెంపొందించాలని పుచ్చలపల్లి సుందరయ్య కోరే వారిని అదే భారతదేశ సంస్కృతిని కాపాడుతుందని విశ్వసించేవారు ఈ దేశ సంస్కృతి సాంప్రదాయాలు పండుగలు కార్మిక కర్షక శ్రమ సంస్కృతి నుంచి ఉద్భవించాయని దీనిని హిందూ మతంతో ఎటువంటి సంబంధం లేని మతాన్ని రాజకీయాలకు ఉపయోగించుకునే హిందుత్వం అనే రాజ్యాధికార సిద్ధాంతాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి తీసుకువచ్చి భిన్నత్వంలో ఏకత్వంలో బతికే భారతదేశాన్ని కులం పేరా మతం పేరా విభజించి పాలన చేస్తుందని దీనివలన అంబానీ అధానీలకు భారతదేశ సంపదను ప్రభుత్వ రంగాన్ని తాకట్టు పెట్టి దోపిడీకి గురి చేస్తున్నదని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వెన్ను విరిచి +- రాంజీ బిల్లుగా మార్చిందని, కనీసం మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెట్టకుండా భారత దేశ రైతుల భవిష్యత్తును అమెరికాకు తాకట్టు పెడుతున్నదని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తను ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను మరిచి ప్రజలను భ్రమలకు గురి చేసే విధంగా వ్యవహరిస్తున్నదని ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మిక కర్షకుల మీదనే కాకుండా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఎన్ని చట్టాలు తెచ్చిన మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు ఆగడం లేదని దీనికి నిదర్శనం వర్తమానంలో ఢిల్లీలో జరిగిన సంఘటనని ఇది మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాల ఫలితమేనని వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని నున్న నాగేశ్వరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ కొండబోయిన నాగేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండలరావు, పార్టీ డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమామతి, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు కరకపల్లి రాయమల్లు, పార్టీ మండల కమిటీ సభ్యురాలు సురబాక ధనమ్మ, శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ ధారావత్ వినోద్ కుమార్, బాజ్ మల్లయ్య గూడెం మాజీ సర్పంచ్ కరపటి రాంబాయమ్మ, బచ్చల బుజ్జమ్మ, బచ్చల వెంకటేశ్వర్లు,ధరావత్ రవికుమార్,ధరావత్ సరిత చీమలపాడు, బాజుమళ్ళాయిగూడెం,బోటి తండా తండా గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 20:**

గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై, జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత మాట్లాడుతూ, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ, తనిఖీలు, రికార్డులు, సి సెక్షన్ ఆడిట్, తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకము, స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని, స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు సౌకర్యములు కల్పించాలని, లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని, ఆసుపత్రి సర్టిఫికెట్లు, సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు. నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి అనుమతి తీసుకోవాలని, మూసివేసిన స్కానింగ్ సెంటర్ లో ఉన్న పరికరాలు, యంత్రాలను విక్రయించినట్లయితే కొనుగోలు చేసిన వారి సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకారం అందించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరు అరుణశ్రీ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ అభినవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపి.ఓ ప్రశాంతి, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ హారిక, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 20:**

వరి ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం రామారావుపేట లో గల రైస్ మిల్, కోటపల్లి మండలం సర్వాయిపేటలో గల గోదాం, వేమనపల్లి మండల కేంద్రంలో గల గోదాములను సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, తరలింపు ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లుల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని, ఇందుకు అవసరమైన హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో త్వరగా సాధించే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లారీల యజమానులు ధాన్యం తరలింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. గోదాములకు తరలించిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని, తదుపరి ఆదేశాల ప్రకారం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ సవరణ జాబితా ప్రక్రియ పూర్తిచేయడానికిసహకరించాలి... సబ్ కలెక్టర్ మ్రినాల్. శ్రేష్ఠ,

అక్షర కలం / భద్రాచలం

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు భద్రాచలం (119 ఎస్టి) నియోజకవర్గంలోని సర్ (ఎస్ఐఆర్)ఓటర్.జాబితామ్యాపింగ్ ప్రక్రియనిర్వహణకురాజకీయప్రజాప్రతినిధులు బిఎల్ఏలనుత్వరితగతిన అపాయింట్ చేసి సంబంధిత బి ఎల్ వో లకు ఓటర్ సవరణజాబితప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం సహాయ ఎన్నికలఅధికారిమ్రినాల్.శ్రేష్ఠ,అన్నారు.బుధవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశం మందిరంలోభద్రాచలంనియోజకవర్గంలో న నూట డెభై తొమ్మిదిపోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులుమరియురెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ మరియు మ్యాపింగ్.ప్రక్రియపైప్రత్యేకసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ సంబంధిత రాజకీయ నాయకుల ప్రజా



ప్రతినిధులతో కలిసిసంబంధిత బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఈనెల పదిహేను నుండి ఇరవై రెండు వరకు ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభమైనందున ఈ నెల ఇరవై నాలుగు న బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి పారాలను పంపిణీ చేయడానికివెళు తున్నందునసంబంధిత రాజకీయ ప్రజా ప్రతినిధులు మీ తరఫున ప్రత్యేకంగా బిఎల్ఏ ను అపాయింట్ చేసి సర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు బి ఎల్ వో లకు సహకరించే విధంగా చూడాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రజలకు బి ఎల్ వో,బి ఎల్ ఎ ల పేరు,మొబైల్ నెంబర్,పోలీస్ స్టేషన్ వివరాలు తెలిసేలాసంబంధిత రెవెన్యూఅధికారులుచొరవచూపాలని,బి ఎల్ ఓ మరియు బిఎల్ఎ లు ఇద్దరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రముఖుల పేర్లు కూడా ఓటర్ జాబితాలో నమోదు చేయాలని, ఫారం-6,7,8ద్వారావచ్చినదరఖాస్తులను త్వరితగతినపరిశీలించిమరణించిన ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, తొలగింపు ప్రక్రియచేపట్టాలనిఆయన అన్నారు. బదిలీ ఓటర్లు,మరణించిన ఓటర్లవివరాలనుసక్రమంగాపరిశీలించి రికార్డులను తయారు చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ జూన్ ఇరవై నాలుగు నుండి జూలై ఇరవై ఐదు వరకు చేపట్టి బిఎల్వోలు ఇంటింటికి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల.వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్,ఎలక్షన్ డిటి.శ్రీమతి వినయశీల,మరియు వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ రెవెన్యూ కార్యాలయాల డిటిలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇల్లందు మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య. ----- ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల రామ్ మహేష్.

అక్షర కలం / ఇల్లెందు.



ఇల్లందు మండలంలోని పలు గ్రామాలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం 21వ తేదీన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నారని ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు మండల రాం మహేష్ బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. ఉదయం 9.00గంటలకు సుదిమళ్ళ గ్రామంలో మెటల్ రోడ్డుకు శంకుస్థాపన. ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే కార్యాలయం లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సంధర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఘనంగా నివాళి అర్పించన అనంతరం ఉదయం10.00 గంటలకు జగదాంబ సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళి.

10.20టూ11.00 రిజర్వ్.

ఉదయం11.30 గంటలకు రాఘబోయిన గూడెం గ్రామంలో స్త్రీ శక్తి భవనానికి శంకుస్థాపన చేస్తారని,

ఉదయం12.00 గంటలకు ఒడ్డుగూడెం గ్రామం నూతన సిసి రోడ్లు ప్రారంభోత్సవం, శంకుస్థాపన లు ఇల్లందు శాసనసభ్యులు కో రం కనకయ్య చేయనున్నారని ఇల్లందుకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ మహేష్ తెలిపారు.

మధ్యాహ్నం1.00 గంటలకు మామిడి గుండాల గ్రామంలో నూతన సిసి రోడ్లు ప్రారంభోత్సవం, శంకుస్థాపన ల నిమిత్తం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పలు ప్రాంతాలలో పర్యటన చేయనున్నారని

ఇల్లందు మండలంలోని ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ మండల పార్టీ నూతన అధ్యక్షులు రామ్ మహేష్ పేర్కొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

రానున్న బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏసీపీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశు వుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని



సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు. అదేవిదంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్,మోహన్ బాబు, బాలకృష్ణ, పాల్గొన్నారు.

# ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ...

## జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక ఉత్సవాలు

## ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పన

## పర్యాటక అభివృద్ధికి హెరిటేజ్ కార్యక్రమాలు దోహదం చేస్తాయి

## జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ విజయవంతం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :






ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు.ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించామనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ,కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు హద్దే లేదు. దేశాన్ని ఏలే బిజెపి సర్కార్ కి బుద్దే లేదు.

## సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి,

అక్షర కలం / భద్రాచలం

గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలకు హద్దే లేకుండా పోతుందని దేశాన్ని పాలించే బిజెపి ప్రభుత్వానికిసిగ్గేలేకుండాపోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎంబీ.నర్సారెడ్డి,విమర్శించారు. పెరిగినపెట్రోల్,గ్యాస్,డీజిల్.ధరలనుతగ్గించాలనిసిపిఐఎంపట్టణకమిటీఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు.పట్టణకార్యదర్శిగడ్డం.స్వామి, అధ్యక్షతనజరిగినఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ నెల నాలుగో తేదీన జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ప్రజలపై బా రాలు మోపుతూపెంచినటువంటి పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలనువెంటనే తగ్గించాలనిడిమాండ్.చేసినారు.ఎన్నికలముందుఅనేకమందిముందుగానేపెట్రోల్,డీజిల్,రేట్లుపెరు



గుతాయని హెచ్చరించారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఇవన్నీ మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మేము ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా ధరలు పెరగవని ప్రగల్బాలు పలికారని గుర్తు చేశారు.ఇప్పుడు రోజువారీగా బంగారం ,వెండి ,ధరలు పెంచినట్టు రోజుకు మూడు రూపాయలు నాలుగు రూపాయలు చొప్పున పెట్రోల్ ,డీజిల్ రేటు పెంచడం ఏంటి అని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు యుద్ధాన్ని కారణంగా చూపించే మోదీ ఆ యుద్ధం రావడానికి అసలు కారణం ట్రంపు అన్న విషయం తెలియదా అని నర్సారెడ్డి ప్రశ్నించారు. ట్రంపు తో మోడీకున్న సంబంధాల వల్లే ఇరాన్ రష్యా నుండి కొనకుండా మోడీ తీసుకున్న విదేశాంగ విధానంతోనే ఈరోజు ఆర్థిక సంక్షోభం తలెత్తుతుందని అన్నారు.మన ప్రక్కనే ఉన్న చైనా నువ్వు వంద శాతం పన్ను లు వేస్తే నేను నూట ఇరవై శాతం పన్నులు వేస్తానని బెదిరిస్తున్నది, కానీ మనం మోడీ కి ఆ విధంగా మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందనిఅన్నారు.దానికి కారణం ఇక్కడున్నటువంటి ఆయన అనుమాయులు అయిన ఆదాని, అంబానీ, ఇతర పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం దేశ ప్రజల నెత్తినఅధికధరలభారంమోపుతున్నారని నర్సారెడ్డి ఆరోపించారు.ఇది సరైనవిధానంకాదనిబిజెపిప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని.మన దేశం సర్వ స్వతంత్ర దేశం మనకు ఎవరు తక్కువ రేటుకు సరఫరా చేస్తే వారి దగ్గర కొనుక్కునేటువంటి హక్కు మనకున్నది.కానీఆ హక్కును కాలరాస్తూమోడీతనస్వప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకుని ప్రజల మొత్తంమీదభారాలుమోపుతున్నారని. అందరికీ ఉచిత సలహాలు ఇస్తూ నడిచి తిరగండి,సైకిల్ మీదతిరగండి

పెట్రోల్ఉత్పత్తులవాడకంతగ్గించండి ,బంగారం కొనుగోలు చేయకండి, టూర్లు వెళ్ళకండి,వర్క్ ఫ్రం హోం చేయండి,అనిసలహాఇచ్చినతెల్లవారే ఐదు దేశాల పర్యటన అని చెప్పి కొన్ని కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నది ఎవరని ప్రశ్నించారు.రూపాయి విలువ రోజు రోజుకి మరింత క్షీణిస్తున్నది ఇప్పటికే తోభై ఏడు రూపాయలకు చేరుకున్న డాలర్ విలువ త్వరలో సెంచరీ కొట్టబోతుందిని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి ఆర్థిక విధానాలు దేశ ప్రజలను నాశనం చేసేవిధానాలుగాకనపడుతున్నాయని అన్నారు.ప్రజలు ఇప్పటికైనా బిజెపి దొంగ నీతి అర్థంచేసుకోవాలని కోరారు.పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలనువెంటనేతగ్గించాలనిడిమాండ్ చేశారు.కమర్షియల్ గ్యాస్ ధరలు పెరగడంతో హోటల్లో అల్పాహారాలు భోజనంధరలుఅమాంతంపెరిగిపోతున్నాయని అన్నారు. వెంటనే కమర్షియల్ గ్యాస్ ధరలు కూడా తగ్గించాలని లేనిపక్షంలో సిపిఐఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి ఇరవై వ వార్డు నెంబర్ అనసూయ పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల.లీలావతి, ఉస్తేల.జ్యోతి,జీవనజ్యోతి,కొలగాని. రమేష్,కుంజా.శ్రీను,కనక.శ్రీ అజయ్ కుమార్,శాఖా కార్యదర్శులు కుంజా.విజయ,సీత,నాగలక్ష్మి, పాల్గొన్నారు

# పట్టు వదలని విక్రమార్కుడు... గుగులోత్. కిషోర్ శివరాం నాయక్,

అక్షర కలం / బూర్గంపహాడ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్.కిషోర్ శివరాం నాయక్, పట్టువదలని విక్రమార్కుడు అని సమస్య ఉందని చెప్పిన వెంటనే శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి,మంచి మనసున్న మహారాజు సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్.కిషోర్ శివరాం నాయక్, సారపాక కు సర్పంచ్ గా రావడం సారపాకప్రజలుచేసుకున్నపుణ్యమని వార్డు సభ్యులు కొమరం సావిత్రి, మూలం నవ్య శ్రీ రెడ్డి లు అన్నారు. మంగళవారం 13 14 15 వార్డులలో గత ఎన్నో ఏళ్లుగావివిధసమస్యలతో బాధపడుతున్నసమస్యలనుగుర్తించుటకు పరిష్కారానికై క్షేత్రస్థాయి పర్యటనకుశ్రీకారంచుట్టారువార్డులలో





ప్రజలులోవోల్టేజీసమస్యవ రియు ఇతరసమస్యలతోఇబ్బందులుపడుతున్నారని వినతి పత్రంసమర్పించిన వెంటనేస్పందించిసంబంధిత అధికారులనుతనవెంటబెట్టుకొనిక్షేత్రస్థాయిలోపర్యటనకుశ్రీకారంచుట్టిసమస్యలను పరిష్కరించుటకు ముందుకు సాగుతున్నారుఇదిచాలాసంతోషకరమని వారన్నారు.గతంలో సారపాక లో పాలన చేసిన పాలకులు కుర్చీలో నుండి కదలకుండా ఆర్డర్ల తోటి పని చేసినపరిస్థితిసారపాకప్రజలుచూశారని ఆరోపించారు ప్రజా పాలనఅంటే ఎలా ఉండాలో ప్రజలకు కనువిందు చేస్తున్న ప్రియతమనాయకులుగౌరవ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ ను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉంది అనిఅన్నారుప్రజలసమస్యలుతెలుసుకొనిప్రజలకోసంపనిచేస్తున్నసర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.లో వోల్టేజీ మరియు నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు సిసి రోడ్ల నిర్మాణ పనులు మరియు నిరుపేద అరులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన చేపట్టినారు ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాల అమలు కోసం ఉన్నత స్థాయిలో తెలియపరిచి కృషిచేస్తామనిసర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలోసారపాక మేజర్.గ్రామపంచాయతీఉపసర్పంచ్ కన్నెదారి.రమేష్,ఎలక్ట్రిసిటీ ఏడి యం ఎల్.నరసింహారావు,ఏఈ ఉపేందర్ రావు,గ్రామపంచాయతీ ఈవో మహేష్,సీనియర్ లైన్మెన్ శ్రీనివాస్,జూనియర్ లైన్మెన్ రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి,ఓబుల్ రెడ్డి,పోతిరెడ్డి. శ్రీనివాసరెడ్డి ,అశోక్ రెడ్డి, పదిహేనో వ వవార్డు.మేబర్.బుక్య.కళ్యాణి,ఏసోబు,హెచ్ఆర్పిఎస్.జిల్లాఉపాధ్యక్షులు దామర.ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిలు రాజమౌళికి పరామర్శ



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

తెలంగాణ సమాచార,పౌర సంబంధాల శాఖ మాజీ డైరెక్టర్ రాజమౌళి ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం జమ్మిబండలోని శ్రీరక్ష హాస్పిటల్ వారి రిహాబ్ బుద్ధలో ప్రముఖ డాక్టర్ జీ.వెంకటేశ్వర్లు (జీవీ) పర్యవేక్షణలో వైద్య సేవలు పొందుతున్నారు.ఈ సమాచారం తెలిసి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావులు ఖమ్మం అడ్వకేట్స్ జేఏసీ చైర్మన్ చైర్మన్ బిచ్చాల తిరుమలరావుతో కలిసి బుధవారం మధ్యాహ్నం రిహాబ్ బుద్ధలో రాజమౌళిని పరామర్శించారు.ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకుని త్వరితగతిన కోలుకోవాలని రవిచంద్ర, రవీందర్ రావు, తిరుమలరావులు ఆకాంక్షించారు.

అక్షరకలం

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహణ




**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాల్లో టూరిజం వారోత్సవం సందర్భంగా బుధవారం పటాన్‌చెరు తొంబ్స్ వద్ద హెరిటేజ్ వాక్ కార్యక్రమాన్ని జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, విద్యార్థులు, యువత, మున్సిపల్ అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న చారిత్రక, సాంస్కృతిక వారసత్వ కట్టడాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పటాన్‌చెరు తొంబ్స్ ప్రాంత చరిత్రకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని, యువతలో వారసత్వ సంపదపై అవగాహన పెంపొందించేందుకు హెరిటేజ్ వాక్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. టూరిజం వీక్‌లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, యువత చరిత్రను తెలుసుకొని వారసత్వ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# జనాభా లెక్కల విధుల్లో ఉన్న ఉపాధ్యాయుడిపై దాడి

**నిందితుడిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి**

**ఎన్యూమరేటర్లకు భద్రత కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్**

**గండీడ్. మే 20 అక్షర కలం;**



గండీడ్ మండల కేంద్రంలో జనాభా లెక్కల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడిపై జరిగిన దాడి ఘటన ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. సెన్సస్--2027 జనాభా లెక్కల కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి సంజీవరెడ్డిపై గండీడ్ మండల కేంద్రానికి చెందిన కొప్పుల గోపాల్ అనే వ్యక్తి అకారణంగా దుర్భాషలాడుతూ దాడికి పాల్పడినట్లు టీఎస్‌యూటీఎఫ్ నాయకులు తెలిపారు. విధుల్లో నిమగ్నమైన ఉపాధ్యాయుడి అంగీని చింపివేయడమే కాకుండా, జనాభా లెక్కలకు సంబంధించిన కీలక పత్రాలను ధ్వంసం చేసి కర్రతో కొట్టిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారిక విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో దాడికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామాల్లో జనాభా లెక్కల విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు తగిన భద్రత కల్పించాలని, విధుల నిర్వహణలో ఆటంకాలు కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సేవలో భాగంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జ్ గదులు ఇవ్వొద్దు, గుర్తింపు పత్రాలు తప్పనిసరి

**జగిత్యాల మే 20 (అక్షర కలం)**



పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ మరియు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలోని లాడ్జ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రత నిబంధనలు మరియు మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, లాడ్జలలో గదులు కేటాయించే ముందు ప్రతి ఒక్కరి నుండి ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. వారి పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి భద్రపరచాలని, అవసరమైన సందర్భాల్లో పోలీసులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా, లాడ్జ ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రవేశ ద్వారాలు, రిసెప్షన్, పార్కింగ్ ప్రదేశాలు మరియు కారిడార్లలో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి 24 గంటల పాటు నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని తెలిపారు. సీసీ ఫుటేజ్ కనీసం కొంతకాలం భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులకు లేదా సరైన గుర్తింపు పత్రాలు లేని వారికి గదులు కేటాయించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉన్నందున లాడ్జ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన లాడ్జ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పట్టణ భద్రతలో లాడ్జ నిర్వాహకుల సహకారం అత్యంత కీలకమని, ప్రజల రక్షణ కోసం పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# బాలికపై దారుణం చేసిన నిందితుడికి 20 ఏళ్ల జైలు

**మహబూబ్ నగర్ .మే 20 .అక్షర కలం ;**



మహబూబ్‌నగర్ జిల్లా బాలసదన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి పోక్సో ప్రత్యేక కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అదనంగా రూ.50 వేల నగదు జరిమానా కూడా విధించింది. కోయిలకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మున్నూరు లక్ష్మయ్య అలియాస్ లక్ష్మయ్య చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో బాలసదన్‌కు వచ్చి, అక్కడ ఉన్న మైనర్ బాలికను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. బాధితురాలు జరిగిన విషయాన్ని ఉపాధ్యాయులకు తెలియజేయడంతో గత ఏడాది మార్చి 17న మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు బాధితురాలి వాంగ్మూలాలు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ ఆధారాలు తదితర సాక్ష్యాలను సేకరించి పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించారు. కేసును విచారించిన పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శ్రీమతి తమన్ రాజరాజేశ్వరి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

# క్రమశిక్షణతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**...నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**...విలేజ్ పోలీస్ ఆఫీసర్లు గ్రామాల్లో విధిగా పర్యటించాలి.**

**...వృత్తిపై నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి.**

**...ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలి. ;**








**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,20)**

కోస్గి: బుధవారం రోజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయణపేట జిల్లాలోని కోస్గి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్, సీఐ సైదులు, ఎస్ఐ బాలరాజు పూలమొక్కలు అందించి ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల పరేడ్ ను, యూనిఫాం టర్నౌట్ ను పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి ప్రతి రోజు స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పిర్యాదుదరులు పోలీసు స్టేషన్ కి వస్తె ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు. ఆన్లైన్ లో ఏవిదంగా నమోదు చేస్తారు అని ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు ఆన్లైన్లో ( సి సి టి ఎం ఎస్) లో ఏవిదంగా నమోదు చేస్తారు అని చేయు విధానము పరిశీలించి పాలు సూచనలు చేశారు. స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, దర్యాప్తు నాణ్యత, పరిశుభ్రత, ప్రజాసేవల అమలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను ఎస్పీ సమీక్షించారు. నేర నియంత్రణ, క్రైమ్ ప్రివెన్షన్ చర్యలు, కేసుల త్వరితగతిన పరిష్కారం, ప్రజలతో సత్సంబంధాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసులు గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విలేజ్ పోలీస్ ఆఫీసర్ తమకు కేటాయించిన గ్రామాన్ని నిరంతరం సందర్శిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది నీట్ టర్న్ అవుట్‌తో పాటు వృత్తిపై నిబద్ధత, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను సావధానంగా, క్షుణ్ణంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో పోలీసులపై నమ్మకం, భద్రత, భరోసా పెంపొందించేలా వ్యవహరించాలని తెలిపారు. డయల్-100 సేవలపై వేగవంతంగా స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజల భద్రత, మహిళల రక్షణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ సూచించారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే హాట్‌స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. కోస్గి పోలీసు స్టేషన్ లో గుడ్ వర్క్ చేసిన హెడ్ కానిస్టేబుల్స్ మురళి మోహన్, విజయమ్మ, పిసి లు యూనస్, టీ. అఖిల్, తనూజ్ లను ఎస్పీ గారు అభినందించి రివార్డ్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, సీఐ సైదులు, ఎస్ఐ బాలరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి.

**రైతులు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి.**

**లారీలు, గన్నీ సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలి: అదనపు కలెక్టర్ మధుమోహన్.**

**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. బుధవారం గద్వాల మండలంలోని చెనుగోనుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. రైతులు ఎండలో ఎక్కువసేపు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి నిర్దిష్టంగా సమీపంలోని మిల్లులను కేటాయించి, నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యమును లారీల్లో తరలించాలన్నారు. కేంద్రాల వారీగా అవసరాన్ని అంచనా వేసి సరిపడా గన్నీ సంచులను పంపిణీ చేయాలని సూచించారు. రిజిస్టర్లలో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు, మిల్లులకు రవాణా చేసిన వివరాలు, ఫోన్ నంబర్లు, తదితర తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రోజూ కేంద్రంలో ఉన్న ధాన్యం నిల్వలు, తేమ శాతం వచ్చిన పరిమాణం, పంపిన లోడ్ల వివరాలను నమోదు చేసి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే అధికారిక వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేసి సంబంధిత ఉన్నతాధికారులతో తక్షణ పరిష్కారం పొందాలని ఆయా కేంద్రాల ఇన్చార్జిలకు, అధికారులకు సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం వర్షం పడితే తడవకుండా సాయంత్రం ఇంటికి వెళ్లే ముందు టార్పాలెన్స్ కప్పి వెళ్లాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, అవకతవకలకు పాల్పడితే సంబంధిత కేంద్రాల ఇన్చార్జిలు, అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, ఏఈఓ ఉషశ్రీ , ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా, కమ్యూనికేషన్ కన్వీనర్‌గా చిప్పకుర్తి శశిధర్ నియామకం

**మందమర్రి, మే 20 అక్షర కలం:**



పట్టణ కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్‌గా చిప్పకుర్తి శశిధర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా చిప్పకుర్తి శశిధర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పనిచేస్తానన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలను ప్రజల ముందుంచి ఎండగడుతూ, పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతానని తెలిపారు.

# భద్రాచలం పట్టణం లో 20 లీటర్ల నాటు సారాయి పట్టివేత.

**అక్షర కలం / భద్రాచలం**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జీ.జనార్దన్ రెడ్డి, ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్,ఎ ఈ ఎస్. కె.తిరుపతి,ఆదేశాలమేరకుభద్రాచలం పట్టణం లో నాటు సారాయి అమ్మకాలపై ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ సిఐ.సిఎచ్.శ్రీనివాస్,మరియుసిబ్బంది కలిసితనిఖీలునిర్వహించగాఇరవై లీటర్ల నాటు సారాయి తోపట్టుబడిన నలుగురిపైకేసునమోదుచేసితదుపరి చర్యల నిమిత్తం భద్రాచలం అబ్కారీ స్టేషన్ లో అప్పగించడమైనది. నాటు సారాయి మరియు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు సమాచారం అందించగలరని మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సిఐ తెలియజేశారు..



# బైక్ దొంగ అరెస్ట్.. 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**మందమర్రి, మే 20 అక్షర కలం:**

పట్టణంలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థుడిని పట్టణ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, నిందితుడి నుంచి 4 లక్షల రూపాయల విలువైన మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ రమేష్ మాట్లాడుతూ, పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన గటాడి లక్ష్మీనారాయణ (48) ఒక పెట్రోల్ పంపులో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగతనాల బాట పట్టాడు. పెట్రోల్ బంకుకు వచ్చే వాహనాలను గమనిస్తూ, పట్టణంలో ఎక్కడైనా ఒంటరిగా, తాళం వేయకుండా లేదా నిర్లక్ష్యంగా పార్క్ చేసి ఉన్న బైక్‌లను లక్ష్యంగా చేసుకునేవాడని, ఎవరూ లేని సమయం చూసి మాస్టర్ కీ లేదా ఇతర పద్ధతుల్లో లాక్ తీసి బైకులను దొంగిలించి పరారయ్యేవాడని తెలిపారు.

**పోలీసుల నిఘా, వాహన తనిఖీల్లో దొరికిన నిందితుడు**

గత కొంతకాలంగా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా బైకులు మాయమవుతుండటంతో బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని అన్నారు. బుధవారం నమ్మదగిన సమాచారం రావడంతో పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు దొంగతనాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. పట్టణ పరిధిలో తానే ఈ దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని, అతనిచ్చిన సమాచారం మేరకు నాలుగు వేర్వేరు కేసులకు (సి ఆర్ నెం: 99, 100, 110, 112, 2026) సంబంధించిన 4 బైక్ స్ప్లెండర్ ప్రో (ఏపీ 01 ఈడి 6088) ?స్ప్లెండర్ ప్లస్ (ఏపీ 01 ఎస్ 8969) ?హెచ్‌ఎఫ్ డీలక్స్ (టీఎస్ 01ఈబి 1329) హెచ్‌ఎఫ్ డీలక్స్ (టీఎస్ 19 బి 4031) బైకులను రికవరీ చేశామని అన్నారు. ?వరుస దొంగతనాల కేసులను సకాలంలో ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ నరేష్ ను, సిబ్బంది రాకేష్, మహేష్, చైతన్య లను ప్రత్యేకంగా అభినందించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలను ఎక్కడపడితే అక్కడ కాకుండా సురక్షితమైన ప్రదేశాలలో లేదా సీసీ కెమెరాల నిఘా ఉన్న చోట పార్క్ చేయాలని, కేవలం హ్యాండిల్ లాక్ మాత్రమే కాకుండా, విధిగా అదనపు లాకులు (డబుల్ లాక్) వేసుకోవడం ద్వారా ఇలాంటి దొంగతనాలను అరికట్టవచ్చు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## మరికెల్: ఫార్మసీ రాయితీల పై వ్యాపారుల నిరసన, ఔషధ దుకాణాలు బందు ;



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,20)**

మరికెల్,(20, మే,)ఆన్‌లైన్ ఫార్మసీ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పరిచయం చేస్తున్న రాయితీలను వ్యతిరేకిస్తూ మరికెల్ మండలంలోని ఔషధ దుకాణాల యజమానులు తెలంగాణ కూడలిలో నిరసన వ్యక్తం చేస్తూ బందు నిర్వహించారు. స్థానిక వ్యాపార సంఘం ఆర్గనైజ్ చేసిన ఈ బందు ప్రశాంతంగా జరిగింది.

బందులో పాల్గొన్న పాత్రధారులు: మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ శెట్టి (శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్), బొంత సతీష్ ముదిరాజ్ (ఆదిత్య మెడికల్స్), బాల్ రాజ్ గౌడ్ (రాఘవేంద్ర), ప్రభాస్ (వాసవి), గోవర్ధన్ గౌడ్ ( జీఎన్ జి), మొసిన్ (అజీజ్), శ్రీకాంత్ (సూర్యా), ఇలియాస్ (నిమ్రా) తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారుల ఆరోపణలు:ఆన్‌లైన్ రాయితీలు స్థానిక రిటైల్ షాపుల ఆదాయం కిందపెట్టుతున్నాయి.ఫార్మసీ ఫార్మాట్ నియంత్రణలో పారదర్శకత లేదని తీవ్ర ఆందోళన.ప్రభుత్వ ప్రోత్సాహం లేదా ఉపశమనం లేకపోవడం వల్ల చిన్న షాపుల భవిష్యత్ సంక్షోభం ఏర్పడే అవకాశం ఉందనీ హెచ్చరించారు.

ఆ యజమానుల చర్యలు:

మండల వ్యాపార సంఘం ధరించాలని జిల్లా అధికారులకు నివేదనలు సమర్పించనుంది.వెంటనే సంబంధిత అధికారులు స్పందించకపోతే రాష్ట్ర స్థాయి నిరసనలు చేపట్టే పరిణామం ఉందని సంఘ నాయకులు ప్రకటించారు.

## పసుపుల గ్రామంలో కొత్త మంచినీటి బోరు ప్రారంభం ;



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 20)**

మరికల్ మండలం పసుపుల గ్రామంలో శివాలయం పక్కన భక్తుల కోసం కొత్త మంచినీటి బోరు బుధవారం ప్రారంభించారు. ఈ బోరు గ్రామ పంచాయతీ నిధుల నుంచి ఏర్పాటు చేశారని సర్పంచ్ నర్మదా రవి గౌడ్ చెప్పారు.ప్రారంభకార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు సూర్యమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మహేష్ కుమార్, మాజీ మండలి సభ్యురాలు జయమ్మ మోహన్ రెడ్డి, కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యులు, పెద్దవారు, మహిళలు మరియు స్థానికులు పాల్గొన్నారు.ప్రాంతస్థులు ఈ సదుపాయానికి సంతోషం వ్యక్తం చేసి గ్రామపాలకులకు ధన్యవాదాలు చెప్పారు. గ్రామ పంచాయతీ బోరు పనుల నిర్వహణను పర్యవేక్షించడానికి సమితి ఏర్పాటు చేయనున్నారని సమాచారం.

## ఆల్ యూనియన్స్, అసోసియేషన్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో... దేశవ్యాప్త సమ్మె లో ఉమ్మడి మెదక్ జిల్లా బిఎస్ఎన్ఎల్ వర్కింగ్, విశ్రాంత ఉద్యోగులు జనవరి 26 నుండి ఐడిఏ బకాయిలను వెంటనే చెల్లించాలి..

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

భారత్ సంచార్ నిగం లిమిటెడ్ ( బిఎస్ఎన్ఎల్) లోని అన్ని యూనియన్స్, అసోసియేషన్ ఐక్య వేదిక పిలుపుమేరకు దేశ వ్యాప్తం సమ్మెలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు.. గత జనవరి నెల నుండి పెండింగ్లో ఉన్న ఐ డి ఏ బకాయిలను తక్షణమే చెల్లించాలని, 2017 నుండి రావలసిన పే రివిజన్ ను అమలు చేస్తూ పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి కేంద్ర కార్యాలయం ఎదుట ఉద్యోగులు డే లాంగ్ ధర్నాను నిర్వహించారు.. ఒకప్పుడు లాభాల బాటలో ఉన్న బిఎస్ఎన్ఎల్ ను కేంద్రంలో ఉన్న అధికార పార్టీలు నిర్వీర్యం చేయడం కాకుండా ఉద్యోగులకు2017 జనవరి నుండి రావాల్సిన పే రివిజన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, ధరల పెరుగుదలకు అనుగుణంగా ఇచ్చే ఐడిఏ జనవరి 26 నుండి వెంటనే చెల్లించాలని,పే రివిజన్ ను అమలు చేయాలని కోరుతూ బిఎస్ఎన్ఎల్ లోని అన్ని



యూనియన్ అసోసియేషన్స్ వర్కింగ్, విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో డే లాంగ్ ధర్నా విజయవంతమైందని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ జే. కిషన్ రావు తెలిపినారు.. ఈ కార్యక్రమంలో ఏఐబిడిపి ఏ, జిల్లా కార్యదర్శి బి కమలాకర రాజు, సర్కిల్ సహాయ కార్యదర్శి కొంక రాజేశ్వర్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి.ధనంజయ, విశ్రాంత ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు బి. నాగయ్య తో బాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

### సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్తాం బీరప్ప జాతరకు హాజరైన హరికృష్ణ

**అక్షర కలం సిద్దిపేట మే 20:**



కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి కార్యక్రమాలుకొనసాగుతున్నాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజలహరికృష్ణఅన్నారు.మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి గ్రామంలో బీరప్ప, చౌడలమ్మ జాతరకు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.గొల్ల కురుమ సంఘం నాయకులు హరికృష్ణకు డప్పులతో సాంప్రదాయ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీరప్ప దేవాలయం వద్ద సొంత ఖర్చులతో బోర్ వేయించి నీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. భవిష్యత్తులో బీరప్ప దేవాలయానికి సంబంధించి తన వంతుగా సహాయం అందించి ఆలయ అభివృద్ధికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.గొల్ల కురుమలు కలిసికట్టుగా జాతర సంబరాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.కాంగ్రెస్ హయాంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నామని ఇంకేమైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకువస్తే స్థానిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామనితెలిపారు.కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గోపికృష్ణ, సర్పంచులు పద్మ, నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ సంతోష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, రెడ్డి అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు మార్క సతీష్, బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, అంజన్న,కొత్త మహిపాల్ రెడ్డి,ఎర్ర మహేందర్,అంబటి మహేష్,టీఎంపీస్ జిల్లాధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్,దేశెట్టి నరేష్, ఏఎంసి వైస్ చైర్మన్ బుస్స రాజశేఖర్,ఆలయ చైర్మన్ కరుణాకర్ భాగన్న,సర్పంచ్ నర్సింహారెడ్డి,ఎర్ర నవీన్,శ్రావణ్,అనిల్ కుమార్ రెడ్డి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ.

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'చాల్కోన్ కలిపిన పిరిడిన్-పిరిమిడిన్, 1,2,4-ఆక్సాడయాజోల్ కలిపిన ఇండోలిజైన్-థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ స్వరూప చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో, ఆశాజనకమైన వైద్యపరమైన అనువర్తనాలు కలిగిన నూతన రసాయన సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ స్వరూప ఔషధపరంగా ముఖ్యమైన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేయడం ద్వారా జీవశాస్త్రపరంగా ప్రాముఖ్యత కలిగిన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు తెలిపారు. సంశ్లేషించిన ఈ సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీతో సహా ప్రామాణిక విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి నిర్మాణాత్మకంగా వర్గీకరించి, తదనంతరం వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేశారన్నారు. అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచాయని, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి వాటి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయని వివరించారు.ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, క్యాన్సర్ చికిత్స కోసం సమర్థవంతమైన చికిత్సా ఏజెంట్ల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ స్వరూప సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సబ్సిడీపై జీలుగు విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి...రహమాన్



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,20)**

సబ్సిడీపై జీలుగు విత్తనాలు ఆగ్రో రైతు సేవ కేంద్రం దగ్గర పంపిణీ చేయడం జరుగుతుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరికల్ మండలం వ్యవసాయ అధికారి రెహమాన్ తెలిపారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఆగ్రో రైతు సేవ కేంద్రం దగ్గర సబ్సిడీపై జీలుగు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ వ్యవసాయంలో పచ్చిరొట్ట ఎరువుగా వాడుతారని, భూమి సారం పెంచడానికి వరి, లేదా మిరప పంటలు వేసే ముందు జీలుగా విత్తనాలు ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వై వెంకట్రాంరెడ్డి, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం యజమాని విష్ణువర్ధన్ రెడ్డి, మరికల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెలగంది వీరన్న, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, అఖిలపక్షం నాయకులు ఆనంద్ కుమార్, హరీష్ కుమార్, రఘు, రామకృష్ణ, అశోక్ కుమార్, చిన్న బాలు, చిన్న రాయుడు, నవీన్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో మునిగి యువకుడు మృతి

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,20)**



ధన్వాడ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని బావిలో ధన్వాడకు చెందిన మున్న (27) మునిగిపోయినట్లు ఈ రోజు మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో సమాచారం అందినట్లు ధన్వాడ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశామని తెలిపారు.అనంతరం పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి, నారాయణపేటకు తరలించడం జరిగిందని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు.



## కలెక్టర్ చే మీడియా అక్రిడిటేషన్ కార్డుల అందజేత

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,20)**

నారాయణపేట, మే 20 : జిల్లాలో పని చేస్తున్న గుర్తింపు కలిగిన జర్నలిస్టులకు 2026 – 2028 కాల వ్యవధి కోసం మంజూరైన తొలి విడత అక్రిడిటేషన్ కార్డులను జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ సిహెచ్ ప్రియాంక బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో లాంఛనంగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, మీడియా జిల్లా ప్రతినిధులు, డీపీ ఆర్వో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా కార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎం ఏ రషీద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కె. నారాయణ రెడ్డి, కే.భీమ్ సేన్ రావు,శ్రీధర్ రావు, అవుటి రాజశేఖర్, నారాయణ, రఫీ, మధుకర్, తాకి పాల్గొన్నారు.

## జిల్లా విద్యాభివృద్ధికి కలెక్టర్ భరోసా

### విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తాం -- జిల్లా కలెక్టర్ ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,20)**

నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, నారాయణపేటలో జిల్లా వార్షిక విద్యా ప్రణాళిక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి గౌరవ జిల్లా కలెక్టర్ మేడమ్ ముఖ్య అతిథిగా హాజరై ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకాడమిక్ రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి మార్గదర్శక ప్రసంగం చేశారు.

**అకాడమిక్ బలోపేతానికి ప్రత్యేక చర్యలు**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేడమ్ విద్యాశాఖకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యా నాణ్యతాభివృద్ధి, అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల సమస్యల పరిష్కారం, అవసరమైన పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యాస స్థాయిల పెంపు, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**ప్రణాళికాబద్ధంగా అకాడమిక్ కార్యక్రమాలు**

జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే అన్ని అకాడమిక్ కార్యక్రమాలు సమగ్ర ప్రణాళికతో, స్పష్టమైన కార్యాచరణతో మరియు నిరంతర పర్యవేక్షణతో అమలు చేయబడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఫలితాధారిత చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ మేడమ్ అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం విద్యాశాఖ సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, ఎస్వో నాగార్జున రెడ్డి, సీఎస్ఎఫ్ ప్రతినిధులు శ్యామ్ సింగ్, జై, శ్రీహర్ష, ఆలోకిత్ ప్రతినిధులు సాయి ప్రమోద్, పవన్, నగేష్, ఎంఈఓలు నిజాముద్దీన్, ఆంజనేయులు, మాధవి, రాంరెడ్డి, గణేష్ సింగ్, బాలాజీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, చంద్రకళ, కిషోర్ మరియు అకాడమిక్ ప్యానెల్ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955